## ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9: ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (ఈవినింగ్) నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 12లోగా చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 16వరకు చెల్లించవచ్చన్నారు. ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్-ఈవినింగ్) నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 13లోగా, రూ.500 అపరాధ రుసుముతో 19లోగా చెల్లించాలని పేర్కొన్నారు. పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## మహంకాళి అమ్మవారికి కుంకుమార్చన

బేగంపేట్ ఆగస్టు 9: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ కుటుంబం అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. వేదపండితులు అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందించారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు శ్రీనివాస్‌గౌడ్, నాగేందర్, మాజీ కార్పొరేటర్ మల్లిఖార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడాలి

బేగంపేట్, ఆగస్టు 9: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి అన్నారు. శుక్రవారం పాటిగడ్డంలో సర్కిల్ అధికారులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ప్రతిఒక్కరు కాలనీల్లో, బస్తీలో మొక్కలు నాటాలని సూచించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశాల్ సుదం, స్థానిక బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నసీంభాను, తాళ్ల రాజు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు సమాజ నిర్మిత కేంద్రాలు

● ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9: గ్రంథాలయాలు సమాజ నిర్మిత కేంద్రాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అన్నారు. సమాజానికి విజ్ఞానం అందించడంలో గ్రంథాలయ పాత్ర ఎంతో కీలకమైనదని చెప్పారు. ఓయూ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం, ఓయూ ప్రధాన గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం లైబ్రరియన్ డే ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఈ-క్లాస్ రూంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా గ్రంథాల్లో మార్పులు రావాలని అన్నారు. సమాజంలో లైబ్రరియన్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని చెప్పారు. అన్నివర్గాల వారికి విజ్ఞాన సంపద అందించడంలో వారు కీలక భూమిక పోషిస్తారని కొనియాడారు. ఐఐటీ హైదరాబాద్ చీఫ్ లైబ్రరీ ఆఫీసర్ డాక్టర్ భోజరాజు గుంజాల్ మాట్లాడుతూ 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ లైబ్రరీస్ అండ్ ద రోల్ ఆఫ్ ఎల్ఐఎస్ ప్రొఫెషనల్స్' అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐటీ రంగంలో కృత్రిమ మేధ, ఆర్ఎఫ్ఐడీ సాంకేతిక పరిజ్ఞానాలను సద్వినియోగం చేసుకోవడంపై సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో ఓయూ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ మాజీ హెడ్ ప్రొఫెసర్ విశ్వమోహన్, ప్రస్తుత హెడ్ డాక్టర్ జే వివేకవర్ధన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయీదా తలత్ సుల్తానా, లైబ్రేరియన్ డాక్టర్ అచల మునిగల్, మాజీ లైబ్రేరియన్లు డాక్టర్ ఎస్.యాదగిరి, డాక్టర్ ఏఎస్ చక్రవర్తి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విఠల్‌నాయక్, లైబ్రరీ అసిస్టెంట్లు శ్రీనివాస్ కుండే, లింగారెడ్డి, పురుషోత్తం, జుమ్‌లాల్, కుమార్, శైలజ, హసన్ మహమ్మద్, సందీప్, శివప్రసాద్, మల్లికార్జున్‌రావు, ప్రొఫెషనల్ అసిస్టెంట్ నరేశ్‌కుమార్, సూపరింటెండెంట్ బిల్యానాయక్, పల్లా మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మెడికల్ కాలేజీలో ఇంటర్వ్యూలు

అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్ అనుదీప్

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 9: సికింద్రాబాద్‌లోని గాంధీ వైద్య కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో ప్రొఫెసర్లు, సహాయ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్లు, ట్యూటర్లు మొత్తం 60 వైద్య పోస్టుల నియామకాలకు ఇంటర్వ్యూ శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీఎంఈ డాక్టర్ ఎన్.వాణి, జిల్లా న్యాయాధికారి రాఘవేంద్రచారి, గాంధీ సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ఎన్ రాజకుమారి, గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిర, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వాల్యా, డాక్టర్ రవి శేఖర్‌రావు, హెచ్ఓడీలు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఈ నెల 12న సర్టిఫికెట్ల పరిశీలన, 13న అభ్యంతరాల స్వీకరణ, 14న నియామకాల పత్రాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.

## పేదల వైద్య సేవలకు సహకారం


మణికంఠకు ఎల్వోసీ అందజేస్తున్న ఏపీ ఎమ్మెల్సీ ప్రొద్దుటూరి రమేశ్, ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 9: నిరుపేదలకు వైద్య సేవలందించేందుకు శ్రమిస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. అడ్డగుట్టలోని లోహియానగర్‌కు చెందిన క్రీడాకారుడు మణికంఠ అనారోగ్యంతో ఉండగా, శస్త్రచికిత్స కోసం రూ.75 వేల విలువ చేసే ఎల్వోసీ పత్రాన్ని సీఎం సహాయనిధి నుంచి సమకూర్చి శుక్రవారం సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందించారు. పేదలకు పద్మారావుగౌడ్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమేశ్ కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

వార్షిక వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ సినీనటులు, గాయకులు

## ఆర్ఎల్ టూర్స్ వార్షిక వేడుకలు

సిటీబ్యూరో, ఆగస్టు 9: ట్రావెల్ ఏజెన్సీల్లో ఒకటిగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్ఎల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ రెండో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించింది. ఎయిర్ టికెటింగ్, గ్రూప్ ప్యాకేజీ, వీసా, ఫారెక్స్, ప్రయాణ బీమా సేవలను ఒకే వేదిక ద్వారా అందిస్తున్నది. మ్యాక్సి విజన్, క్లౌడ్‌టారో, గ్నాపికా ఎంటర్‌టైన్‌మెంట్, ఎస్‌జీ మూవీ మేకర్స్ తదితర ప్రతిష్టాత్మక కార్పొరేట్ సంస్థలన్నింటికీ ఈ సంస్థనే సేవలందిస్తోంది. ఉత్తర అమెరికా తెలుగు సంఘం, నాటా, తానా, ఆటా వంటి మరెన్నో సంస్థలకు ప్రయాణ సేవలను అందిస్తోంది. వేడుకల్లో ప్రముఖ గాయని గీతామాధురి, సినీ నటులు సుమ, రాజీవ్ కనకాల, సునీత, ఆర్పీ పట్నాయక్, కౌసల్య, సింహ, గ్లోబ్ ట్రాటర్ సీఈవో అనురాధ చెట్టి, ఆర్ఎల్ ఎండీ రాజ్ అల్లడ పాల్గొన్నారు.

## జాతీయ రసాయన దినోత్సవం

జాతీయ రసాయన దినోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9: ఓయూ కెమిస్ట్రీ విభాగంలో జాతీయ రసాయన దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత రసాయన శాస్త్ర పితామహుడు ప్రొఫెసర్ ప్రఫుల్ల చంద్రరాయ్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్, క్విజ్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. వారు మాట్లాడుతూ నిత్యజీవితంలో రసాయనశాస్త్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. కార్యక్రమంలో విభాగం హెడ్ ప్రొఫెసర్ మనోహర్, బీవోఎస్ చైర్మన్ ప్రొఫెసర్ రామచందర్, అధ్యాపకులు ప్రొఫెసర్ పి.విజయకుమార్, ప్రొఫెసర్ హరిపద్మశ్రీ, ప్రొఫెసర్ పద్మావతి, ప్రొఫెసర్ యాదగిరి, ప్రొఫెసర్ టి.గంగాధర్, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ పి.మురళీధర్‌రెడ్డి, డాక్టర్ బి.విజయ్‌కుమార్, డాక్టర్ సోమేశ్వర్ పోల, డాక్టర్ రాజు జన్నపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల అభివృద్ధికి చొరవ తీసుకోవాలి

నినదిస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9: ఆదివాసీల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఓయూలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీసీ గేటు నుంచి కళాకారుల ప్రదర్శనలతో ప్రారంభమైన ర్యాలీ ఆర్ట్స్ కళాశాల వరకు సాగింది. ఠాగూర్ ఆడిటోరియంలో సభను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ఆదివాసీలకు 5వ షెడ్యూల్‌లో భూమిపై చట్టాలు, హక్కులను పొందుపరిచారని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో 1/70 చట్టాన్ని అమలు చేస్తేనే ఆదివాసీల చేతుల నుంచి భూములు అన్యాక్రాంతం కాకుండా ఉంటాయన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఆదివాసీల చట్టాలు, హక్కుల కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశ మూలవాసులైన ఆదివాసీలు నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని, రాజ్యాంగంలో రూపొందించిన చట్టాలు అమలు కాకపోవడంతో వారు అడవులకే పరిమితమయ్యారని అన్నారు. గుస్సాడి, డోలు చప్పుళ్లు, నృత్యాలతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ఆదివాసీ ప్రొఫెసర్లు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చెక్కు అందజేత

మారేడ్‌పల్లి, ఆగస్టు 9: సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయి కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యుడు సత్యనారాయణ భార్య బాలమణికి రూ.2,61,434 చెక్కును గురువారం సికింద్రాబాద్ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు చిలుకు స్వామి అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ రమేశ్, సెక్రటరీ రవిశంకర్, చక్రదరర్, విజజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు ప్రజల సహకారం అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ సర్దార్‌సింగ్, ఇన్‌స్పెక్టర్లు

బేగంపేట్, ఆగస్టు 9: పోలీసులకు ప్రజల సహకారం అవసరమని మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్ అన్నారు. రానున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పీస్ కమిటీ సభ్యులతో మహంకాళి ఏసీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గణేశ్ విగ్రహాల ఏర్పాటు, నిమజ్జనం అంశాల్లో పోలీసులు సూచించిన అంశాలను పాటించాలని చెప్పారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తం ఉంటూ పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో మహంకాళి, మార్కెట్, రాంగోపాల్‌పేట్ పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, పరశురాం, రాఘవేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌నగర్ రాయల సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఉదయం 6 గంటలకు సమితి అధ్యక్షుడు ఆర్సీ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఆర్‌నగర్ నుంచి తరలిన ప్రతినిధుల బృందం సిద్దిపేట జిల్లాలోని నాచారం లక్ష్మి నర్సింహ స్వామి, వర్గల్ మండలంలోని సరస్వతి ఆలయం, రత్నాయల వెంకటేశ్వరస్వామి, మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గా దేవి, మందిరాలను సందర్శించి అక్కడ శ్రావణమాస పూజలతో పాటు మొక్కలు నాటి ప్రకృతి పట్ల తమ బాధ్యతలను నిర్వర్తించారు. నాచారం ఆలయ ఈవో ఎస్.అన్నపూర్ణ, రాయల సేవా సమితి ఆధ్యాత్మిక, సామాజిక బాధ్యతా కార్యక్రమాలను అభినందించారు. – అమీర్‌పేట్

## వర్సిటీలకు పూర్తిస్థాయి వీసీలను నియమించాలి

విలేకరుల సమావేశం అనంతరం నినదిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు తక్షణమే పూర్తిస్థాయి (రెగ్యులర్) వైస్ చాన్స్‌లర్లను నియమించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని న్యూ సెమినార్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు వర్సిటీలను సందర్శించలేదన్నారు. పూర్తిస్థాయి వీసీలను నియమిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ఊసే మర్చిపోయిందని దుయ్యబట్టారు. ఇప్పటికీ సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయలేదని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, నాయకులు గ్యార నరేశ్, భగత్, అనిల్ పాల్గొన్నారు.

## ఏసీపీని కలిసిన కార్పొరేటర్

సికింద్రాబాద్, ఆగస్టు 9: ఈస్ట్ జోన్ చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డిని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ మర్యాదపూర్వకంగా కలిశారు. అమ్మవారి బోనాల పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాత్రి సమయంలో సీతాఫల్‌మండి పరిధిలోని పలు ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేయించాలని కోరారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9: టెక్ మహీంద్రా ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలపై అవగాహన శిబిరం నిర్వహించనున్నారు. ఫౌండేషన్‌తో పాటు అప్సా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలోని టెక్ మహీంద్రా స్మార్ట్ ఉపాధి శిక్షణ కేంద్రం గురించి తార్నాక డివిజన్ శాంతినగర్ చౌరస్తాలో అవగాహన కల్పించారు. మేనేజర్ షేక్ మౌలా మాట్లాడుతూ ట్యాలీ ప్రైమ్ కం అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, కమ్యూనికేటివ్ ఇంగ్లిష్, ఇంగ్లిష్ టైపింగ్, ఇంటర్నెట్ కాన్సెప్ట్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చి, వంద శాతం ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులు గాంధీ ఆస్పత్రి ఎదురుగా ఉన్న కేంద్రానికి నేరుగా రావచ్చని, ఇతర వివరాలను 9154990135/33 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో శిక్షణ కేంద్రం సిబ్బంది విజయ్, ప్రతాప్, జయశ్రీ పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధి కృషిచేస్తా

బోయిగూడలో కనకదుర్గ ఆలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 9: ఆలయాల అభివృద్ధి కృషిచేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తన సొంత నిధులతో న్యూబోయిగూడలోని సున్నంబట్టిలో నూతనంగా నిర్మించిన ఏడుపాయల కనకదుర్గ ఆలయాన్ని ఆయన ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌ముదిరాజ్, రాహుల్, సాయికుమార్, శ్రీనివాస్ ఆయనను సన్మానించారు. బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత, లష్కర్ జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్, వెంకటేశన్‌రాజు, లక్ష్మిపతి, మహేశ్ పాల్గొన్నారు. న్యూబోయిగూడలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్, ఆలయ కమిటీ ముఖ్య ప్రతినిధులు సౌరవ్ జైస్వాల్, అశోక్‌కుమార్, మురళీమోహన్, గణపతిరావు, క్రాంతికుమార్, రాఘవేంద్ర, ముఖేశ్‌గుప్తా ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

## కృత్రిమ మేధ అన్ని రంగాల్లోకి ప్రవేశించింది

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 9: ప్రస్తుత రోజుల్లో కృత్రిమ మేధ అన్నిరంగాల్లోకి ప్రవేశించిందని ఓయూ సీఎస్ఈ విభాగం అధ్యాపకుడు డాక్టర్ మహ్మద్ అబ్దుల్ హమీద్ అన్నారు. భవిష్యత్తులో కృత్రిమ మేధ నమూనాలు సాధ్యమయ్యే ప్రతిరంగానికి ఇది విస్తరిస్తుందని చెప్పారు. ఓయూ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ సోషల్ మీడియా నెట్‌వర్క్ అనాలసిస్'పై ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఒకప్పుడు అసాధ్యమని భావించిన విషయాలు ఇప్పుడు సర్వసాధారణంగా మారిపోయాయన్నారు. కృత్రిమ మేధ మానవ మెదడును అనుకరిస్తోందని చెప్పారు. 1956 నుంచి పరిశోధనలు జరుగుతున్నాయని, సాంకేతికత ఉద్యోగుల నుంచి కూడా త్వరలోనే పనిని లాక్కుంటుందని, ప్రస్తుత ఉద్యోగాలు భవిష్యత్తులో ఉండబోవని చెప్పారు. భావోద్వేగాలు కూడా కృత్రిమ మేధకు సాధ్యం కానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం హెడ్ డాక్టర్ టి. సతీశ్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ బి.రామకృష్ణ, డాక్టర్ కె.రామస్వామి, శివ త్రిశూల్, హెచ్‌కే అమృత తదితరులు పాల్గొన్నారు.

## 'పవిత్రోత్సవ సహిత మహా కుంభాభిషేకం'

మారేడ్‌పల్లి, ఆగస్టు 9: సికింద్రాబాద్ గణపతి ఆలయంలో ఈనెల 15నుంచి 19 వరకు జరిగే 'పవిత్రోత్సవ సహిత మహా కుంభాభిషేకం' ఆహ్వాన పత్రికను శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నేత నివేదితకు ఆలయ చైర్మన్ ఓదెల సత్యనారాయణ, పాలక మండలి సభ్యులు శుక్రవారం అందజేశారు. గణపతి ఆలయంలో జగద్గురు పుష్పగిరి శంకరాచార్య సహాసంస్థాన పీఠాధిపతులు, అభినవోద్దండ విద్యా శంకరభారతి స్వామి చేత పూజలు నిర్వహించనున్నట్లు చైర్మన్ వెల్లడించారు.

## పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత

ఎస్పీ కాలేజీలో విద్యార్థులకు మొక్కలు అందజేస్తున్న డీసీ సమ్మయ్య, ఏఎంసీ కిరణ్‌రెడ్డి

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 9: పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని జీహెచ్ఎంసీ బేగంపేట్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య అన్నారు. శుక్రవారం పద్మారావునగర్‌లోని సర్దార్ పటేల్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. తాగునీరు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాలలో చెత్తా చెదారం లేకుండా జాగ్రతలు తీసుకోవాలని, దోమల నివారణలో సహకరించాలని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ ఎన్.హేమలత, వైస్ ప్రిన్సిపాల్ అమర్నాథ్‌శర్మ, జీహెచ్ఎంసీ చీఫ్ ఎంటమాలజిస్ట్ రాంబాబు, ఏఎంసీ కిరణ్‌రెడ్డి, డీసీపీ క్రిస్టాఫర్ పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు ఆహ్వానం

రాజేందర్‌యాదవ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నిర్వాహకులు

అడ్డగుట్ట, ఆగస్టు 9: మెట్టుగూడ కిందిబస్తీలో ఈనెల 11, 12 తేదీల్లో జరిగే బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ర్యాల అడవయ్యయాదవ్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ర్యాల రాజేందర్‌యాదవ్‌ను కోరారు. శుక్రవారం ఆయనను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు నవీన్, టింకు, అజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

క్లాక్‌టవర్ ఆలయంలో పూజలు

బంగారు మైసమ్మ ఆలయంలో పూజలు

నాగదేవత ఆలయంలో పూజల్లో పాల్గొన్న నరేందర్‌రెడ్డి, సుక్కా మల్లేశ్, తదితరులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/సనత్‌నగర్, ఆగస్టు 9: సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో శుక్రవారం నాగుల పంచమి పురస్కరించుకొని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆయాల ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం పలు ఆలయాల ఆవరణలో అన్నదానం నిర్వహించారు.

## జాబ్ ఫెయిర్ విజయవంతం

అమీర్‌పేట్, ఆగస్టు 9: జెనెక్సా స్టాఫింగ్ సొల్యూషన్స్ సహకారంతో దిశ, డాన్ బాస్కో సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం సనత్‌నగర్‌లో జరిగిన జాబ్ ఫెయిర్ విజయవంతమైంది. 184 మంది అభ్యర్థులు లాజిస్టిక్స్, అకౌంట్స్, నర్సింగ్, ఫార్మసీ, బ్యాంకింగ్, ఐటీ, డిజిటల్ మార్కెటింగ్, హోటల్స్, డ్రైవింగ్ విభాగాలకు దరఖాస్తులు చేసుకున్నారు. ఇందుకు 17 కంపెనీలు శిబిరాలను నిర్వహించాయి. అర్హతలు, అనుభవం ఆధారంగా ఆయా సంస్థలు 76 మందిని ఎంపిక చేసి ఆఫర్ లెటర్లను అందజేశాయి. ఆఫర్ లెటర్లు అందుకున్న అభ్యర్థులతో పాటు ఫెయిర్‌ను విజయవంతం చేసిన దిశ డైరెక్టర్ ఫాదర్ జస్టిన్, సంస్థ ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్లు ఐవనో వాజ్, టి.కార్తీక్‌లను ఫాదర్ జోస్ అభినందించారు.

## హుండీ లెక్కింపు

సికింద్రాబాద్, ఆగస్టు 9: చిలకలగూడ కట్ట మైసమ్మ, పోచమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు జరిగింది. బోనాల జాతర తరువాత లెక్కింపు చేశారు. ఆలయ హుండీ లెక్కింపులో రూ. 3లక్షల 65వేల 610 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ మహేందర్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమ, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమలాచార్యులు, చైర్మన్ గుంటి కృష్ణ, ధర్మకర్తలు శ్రీనివాస్‌ముదిరాజ్, దేవేందర్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు సాయియాదవ్, మురళి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అడ్డగుట్ట, ఆగస్టు 9: జాగ్రత్తలతో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చునని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ జయ అన్నారు. శుక్రవారం అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తుకారాంగేట్‌లో వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో బస్తీల వారిగా ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నట్టు ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. హెల్త్ క్యాంప్‌లో భాగంగా సుమారు 150 మందికి మలేరియా, డెంగ్యూ వ్యాధి నిర్ధారణ ప